





భూ రీసర్వేలో వివాదాలు తీరేనా..!

రాష్ట్ర ప్రభుత్వం పేద, మధ్య తరగతి నుంచి పన్నులు వసూళ్లు చేయడానికి అనేక రకాల ఎత్తుగడలు వేస్తుంది. నిన్నటి వరకు భూమి శాశ్వత హక్కు పేరుతో, (ఓటిఎస్) పథకం రచించింది. ప్రజల నుంచి వ్యతిరేకత రావడంతో వెనక్కితగ్గింది. ఇప్పుడు 'మీ భూమి- మా హామీ' పేరుతో వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూ హక్కు భూ రక్ష పథకం పేరుతో రీ సర్వే నిర్వహిస్తున్నారు. గ్రామాల్లో భూ రీసర్వే నిర్వహిస్తున్నారు. నెల్లూరు కార్పొరేషన్‌లో నేడో, రేపో నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లాలో వేలాది ఎవరాల కోర్టు వివాదాల్లో ఉంది. ఇంటి స్థలాలు, స్థిర ఆస్తులు వివాదాల్లో ఉన్నాయి. ఇలాంటి సమయంలో భూ హక్కు ఇస్తామని ప్రభుత్వం ముందుకొస్తుంది. నగరాలు, పట్టణాల్లో ప్రజల నుంచి పన్నులు వసూళ్లు చేయడానికి పక్కా వ్యూహంతో ప్రభుత్వం ఈ పథకానికి శ్రీకారం చుడుతోంది. భూ రీసర్వే ద్వారా వివాదాలు తీరకపోగా, పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రజల కోసమని చెబుతున్నా ప్రభుత్వం ప్రజలపై భారాలు మోపడానికే ప్రాధాన్యత ఇస్తుందని తెలుస్తోంది.

- ❍కార్పొరేషన్‌లో సన్నాహాలు
- ❍కోర్టు కేసుల్లో భూ వ్యవహారాలు
- ❍ప్రజల నుంచి పన్నుల కోసం ఎత్తుగడలు

ప్రజాశక్తి - నెల్లూరు ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం వంద సంవత్సరాల భూ రికార్డులను మార్పు చేయడానికి వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకం పేరుతో " మీ భూమి- మా హామీ' పథకం నిర్వహిస్తుంది. జిల్లాలోని 38 గ్రామాల్లో డ్రోన్లు ద్వార భూమి సర్వే నిర్వహిస్తున్నారు. గ్రామాల్లో ఇప్పటికే వేలాది ఎకరాలు కోర్టు కేసులో ఉన్నాయి. అన్నదమ్ములు, దాయాదులు, కొను గోలు దారుల మధ్య వివాదాలు నలుగు తున్నాయి. అనేక మంది పేదలు వివిధ రకాలు ప్రభుత్వ భూములు సాగు చేసుకుంటున్నారు. ప్రభుత్వం భూములకు హక్కు కల్పిస్తామని ప్రకటించింది. ఇప్పటికే రిజిస్ట్రేషన్ కార్యాలయాల ద్వార క్రయ విక్రయాలు జరిగాయి. జరుగుతున్నాయి. వివాదాలుంటే కోర్టులో కేసులు పెండింగ్ ఉన్నాయి. వీటన్నంటికి శాశ్వత హక్కు ఇస్తామని ప్రభుత్వం చెప్పడం వివాదస్పదమ వుతోంది. కోర్టు కేసులను ప్రభుత్వం ఎలా పరిష్కరిస్తుంది. సర్వే నిర్వహించి రెవెన్యూ రికార్డుల వివరాలు డిజిటల్ రూపంలో తీసుకొస్తామని ప్రకటించింది. భూకమత పత్రం, సర్వే పత్రం, రీ సర్వే ల్యాండ్ రిజిష్టర్, 1 బి రిజిష్టర్, శాశ్వత భూ హక్కు పత్రం ఇవ్వడం జరుగుతుందని ప్రభుత్వం చెబుతోంది. ఇప్పటికే తల్లిదండ్రుల మృతి చెందిన తరువాత ఆస్తుల కోసం పిల్లలు వివాదాలు కొనసాగుతున్నాయి. దాయాదులు భూమి కోసం గొడవలు పడుతున్నారు. ఇలాంటి సమయంలో మీ భూమి మీ సమక్షంలో సర్వే నిర్వహించి ఇస్తామని చెబుతోంది. ప్రభుత్వం హామీతో శాశ్వత భూమి హక్కు పత్రం ఇస్తామని, ల్యాండ్ పార్శిల్ మ్యాపులు ఇస్తామని చెబుతోంది. అభ్యంతరాలు పరిష్కరించడానికి మేజస్ట్రేట్ టీమ్ ఉంటుందని చెబుతున్నారు. ఇటీవల గ్రామ సచివాయలాలకు మేజిస్ట్రేట్ పవర్ ఇస్తూ జిఒ ఇచ్చిన విషయం తెలిసిందే. సగం సమస్యలు రెవెన్యూ రికార్డుల్లో ఉన్నాయి. వీటిని ఎలా చూడాలో తెలియని పరిస్థితులున్నాయి. ఇలాంటి సమయలో ల్యాండ్ వ్యవహారాల్లో ఎలాంటి అనుభవం లేని సచివాలయ సిబ్బందికి ఈ పని అప్పచెప్పడానికి ప్రభుత్వం చూస్తుంది. సాధారణంగా తహశీల్దారులే భూ రికార్డులు తారు మారు చేసి, పెద్దలకు దోచి చెడుతున్నారు. ఇటీవల బుచ్చిరెడ్డిపాళెం తహశీల్దార్ భూరికార్డులు మార్పుచేసి, సస్పెండ్ అయిన విషయం తెలిసిందే. జిల్లా వ్యాపితంగా రెవెన్యూ అధికారులు ఇలాంటి వివాదాల్లో చిక్కుకొని ఉద్యోగాలు పోగొట్టుకున్నారు. పొదలకూరు తహశీల్దారు స్వాతి ఈ కేసులో ఏసిబి విచారణ ఎదుర్కొంటు న్నారు. ఇలాంటి సమస్యలుంటే ఇప్పుడు భూములకు తామే రికార్డులు ఇస్తున్నామని చెప్పడం అనేక వివాదాలకు కేంద్రంగా మారుతోంది.



కార్పొరేషన్ పరిధిలో రీ సర్వే..!

నెల్లూరు కార్పొరేషన్ పరిధిలో రీ సర్వే నిర్వహించడానికి అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. 54 డివిజన్లలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. వాలంటీర్ల ద్వార ఇంటి యజమానులకు నోటీసులు జారీ చేశారు. భూ రికార్డులు తీసుకొని ఉంటే తామే వచ్చి కొలతలు వేసి, రికార్డులు ఇస్తామని ప్రకటించారు. నెల్లూరు కార్పొరేషన్ పరిధిలో అనేక ఇంటి స్థలాలు వివాదాల్లో ఉన్నాయి. కొందరికి రికార్డులు లేవు అక్రమ లేవుట్లో నివాసముంటున్నారు. ఇలాంటి వారికి ఏ విధంగా రికార్డులు ఇస్తారని ప్రశ్నిస్తున్నారు. తల్లిదండ్రులు పేరుతో భూ రికార్డులుండి, పిల్లలు ఆస్తుల కోసం వివాదాలు పడుతున్నారు. నగరంలో అపార్ట్‌మెంట్‌ల్లో వేలాది మంది నివశిస్తున్నారు. ఇక్కడ కూడా రికార్డులు సక్రమంగా లేవు. ఒక్కో పట్టా, ఇద్దరు ముగ్గురుపై ఉంది. ఒకటి ఇంటో మరొకరు నివాసముంటున్నారు. ఇక్కడ రికార్డుల సమస్యలున్నాయి. తప్పుల తడకగా, వివాదాల్లోని భూ రికార్డులను సచివాలయ సిబ్బంది ఏం చేస్తారో తెలియని పరిస్థితి. వాస్తవంగా ప్రభుత్వం భూ రికార్డుల పేరుతో పన్నులు వసూళ్ల చేయడానికి పక్కా వ్యూహంతో వ్యవహరిస్తున్నారని తెలుస్తోంది. రికార్డులు తయారు చేసి, పక్కా వ్యూహంతో వసూళ్ల పర్వానికి సిద్ధమవుతున్నారని సమాచారం.

లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ

ప్రజాశక్తి-నెల్లూరు :రూరల్ నియోజకవర్గంలోని 17వ డివిజన్ ఆకుతోట 17/2 సచివాలయం నందు జగనన్న సంపూర్ణ గృహహక్కు (ఓ.టి.యస్) పథకం ద్వారా లబ్ది పొందిన లబ్ధిదారులకు గృహ యాజమాన్య హక్కు ధ్రువీకరణ పత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి నగరపాలక సంస్థ మేయర్ స్రవంతి జయవర్ధన్ ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రూరల్ శాసన సభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, వైయస్సార్ సేవాదళ్ అధ్యక్షులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డిల ఆదేశాల మేరకు రూరల్ నియోజకవర్గంలోని 17వ డివిజన్ ఆకుతోట 17/2 సచివాలయ పరిధిలోని ఓ.టి.యస్ పథకం లబ్ధిదారులకు గృహ యాజమాన్య హక్కు ధ్రువీకరణ పత్రాలను అందజే శామన్నారు. 17వ డివిజన్ కార్పొరేటర్ పేనేటి సుధాకర్, అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మేయర్ స్రవంతి

కమిషనర్‌తో ఐఐటి ప్రతినిధులు భేటీ

ప్రజాశక్తి-నెల్లూరు :కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల శాఖ , కేంద్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారి ఆదేశాల మేరకు చెన్నై ఐ.ఐ.టి ప్రతినిధుల బృందం నగర పాలక సంస్థ కమిషనర్ హరిత తో కార్యాలయంలో బుధవారం భేటీ అయ్యారు. నగర పాలక సంస్థ పరిధిలో వాయు కాలుష్య కారకాలు, ఇతర అంశాల తీవ్రతను అధ్యయనం చేయడానికి బృందం నియమింపబడిందన్నారు. బృంద ప్రతినిధులు నగర వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో పర్యటించి వివిధ సామాజిక అంశాలను అధ్యయనం చేయనున్నారని తెలిపారు. కేంద్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నోడల్ అధికారి కరుణాకరన్, చెన్నై ఐ.ఐ.టి ప్రతినిధులు ఉదిత్ గుప్తా, విజయ్ పాల్, ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ సంపత్ కుమార్, ఈ.ఈ సంజయ్, డి.ఈ సురేష్ పాల్గొన్నారు.

అధిక ధరలకు టిక్కెట్లు విక్రయిస్తే చర్యలు

ప్రజాశక్తి-నెల్లూరు :సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రయాణికుల రద్దీని ఆసరాగా చేసుకొని అధికమైన ధరలతో టికెట్లు విక్రయిస్తూ, ప్రయాణికుల వద్ద ఎక్కువ డబ్బులు వసూలకు పాల్పడితే ట్రావెల్ యజమానులపై , ఏజెన్సీలపై రవాణాశాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకుంటారని ఉపరవాణ కమిషనర్ చందర్ హెచ్చరించారు. బుధవారం ఉప రవాణ కమిషనర్ వారి కార్యాలయంలో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుల యజమానులు ట్రావెల్ బుకింగ్ ఏజెన్సీస్‌లతో సమావేశం నిర్వహించారు.కావలి ప్రాంతీయ రవాణా శాఖ అధికారి వై.సుధాకర్ రెడ్డి, నెల్లూరు ప్రాంతీయ రవాణా శాఖ ఇన్‌ఛార్జి అధికారి కె మురళీమోహన్ బాలమురళీకష్ణ, కార్తీక్ పవన్,పూర్ణచంద్రరావు,స్వప్నల్ రెడ్డి పాల్గొన్నారు

'జగనన్న తోడు' నిధులు జమ



లబ్ధిదారులకు చెక్కు అందజేస్తున్న దృశ్యం


ప్రజాశక్తి-నెల్లూరు

జగనన్న తోడు పథకం కింద జిల్లా లోని 19,093 మందిక జగనన్న తోడు లబ్దిదారులకు రూ.19.09 కోట్ల మెగా చెక్కును, జిల్లాలోని 30,743 మంది జగనన్న తోడు లబ్దిదారులకు వడ్డీ రీయింబర్స్మెంట్ కింద రూ. 58.80 లక్షల మెగా చెక్కును పంపిణీ చేశారు. బుధవారం తాడేపల్లిలోని సిఎం క్యాంపు కార్యాలయం నుంచి సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి కంప్యూటర్ బటన్ నొక్కి నేరుగా లబ్దిదారుల ఖాతాలో జమ చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు కలెక్టరేట్ లోని తిక్కన ప్రాం గణం నుండి జిల్లా కలెక్టర్ కె.వి. ఎన్. చక్రధర్ బాబు,జడ్‌పిచైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, నగర మేయర్ పొట్లూరి స్రవంతి, శాసన మండలి సభ్యులు బల్లి కల్యాణ్ చక్రవర్తి, ముస్లీం సంచార జాతుల కార్పొరేషన్ చైర్ పర్సన్ సయ్యద్ ఆసిఫా, డి.ఆర్.డి.ఎ పిడి సాంబశివారెడ్డి, మెప్మా పిడి రవీంద్ర, జగనన్న తోడు లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కలెక్టర్ కె.వి.ఎన్. చక్రధర్ బాబు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాల కార్యక్రమం ద్వారా అన్నీ వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. జిల్లాలో జగనన్న తోడు పథకం కింద మొత్తం 6 విడతల్లో ఒకొక్క లబ్దిదారుడికి రూ. 10 వేల చొప్పున 1,39,999 మందికి రూ.139.99 కోట్ల చిరు వ్యాపారస్తులకు వడ్డీ లేని రుణాలను పంపిణీ చేశామన్నారు. తీసుకున్న రుణాలను లబ్దిదారులు సద్వినియోగం చేసుకొని ఆర్థికా భివృద్ధి సాధించాలని లబ్ధిదారులకు సూచించారు.

గణతంత్ర దినోత్సవ వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు

కలెక్టర్ చక్రధర్‌బాబు

ప్రజాశక్తి-నెల్లూరు



మాట్లాడుతున్న కలెక్టర్ చక్రధర్‌బాబు

ఈనెల 26వ తేదీన గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలని కలెక్టర్ కెవిఎన్ చక్రధర్ బాబు అధికారులను ఆదేశించారు. బుధవారం నగరంలోని జెడ్‌పి సమావేశ మందిరంలో కలెక్టర్ సంయుక్త కలెక్టర్ రోనంకి కూర్మానాద్, డిఆర్ఓ వెంకటనారా యణమ్మ, ఎఎస్‌పి శ్రీనివాసరావు లతో కలిసి గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై జిల్లా అధికారులతో సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశానికి కొంతమంది జిల్లా అధికారులు సమావేశానికి సకాలంలో రాకపోవడంతో కలెక్టర్ కొంత అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాల యాలు, ప్రభుత్వ రంగ సంస్థలు, విద్యా సంస్థల్లో జాతీయ పతాకాన్ని ఎగరవేసి జాతీయ గీతాన్ని ఆలపించేలా చర్యలు చేపట్టాలని సూచించారు.జాతీయ పతాకం వినియోగంలో తప్పనిసరిగా నియమాలను పాటించేలా జాగ్రత్త వహించాలన్నారు. డివిజన్, మండల స్థాయిల్లో ఉదయం 7:30 లోగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరిం చాలన్నారు. జిల్లా స్థాయిలో ఉదయం 8:30 గంటలు పోలీస్ పేరెడ్ మైదానానికి హాజరై వేడుకలు జరుపుకోవలసి ఉంటుందన్నారు. ఈ వేడుకలలో 10 సంవత్సరాల లోపు పిల్లలను, 60 సంవత్సరాల పైబడి వయస్సు కలిగిన వద్దులు లేకుండా కోవిడ్ నిబంధనలు విధిగా పాటించేలా చూడాలన్నారు. అతిథులుగా వస్తున్న స్వాతంత్ర సమర యోధులు వారి కుటుంబ సభ్యులను మర్యాదపూర్వకంగా తీసుకువచ్చి జాగ్రత్తగా వారి నివాసాలకు చేర్చే బాధ్యతను తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. జడ్‌పి సిఇఒ బి చిరంజీవి, డ్వామా ఐసిడిఎస్, మెప్మా పిడిలు శ్రీ వెంకటరావు, సౌజన్య, రవీంద్ర, ఐటీడీఏ పీవో మందా రాణి, డిటిసి బి చందర్, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, సిపిఓ సాలెం రాజు, నగర ఉప కమిషనర్ చెన్నుడు, డీ ఈవో సుబ్బారావు ,ఆర్డబ్ల్యూఎస్ ఎస్.ఈ రంగ వరప్రసాద్, సిగ్నల్ సీఈవో పుల్లయ్య, డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ పెంచలయ్య ప్రజా రవాణా అధికారి శేషయ్య ఉన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

నెల్లూరు :ఎపి ఎన్‌జిఒ భవనంలో ఆల్ ఆంధ్రప్రదేశ్ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం 2023వ సంవత్సరం టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. బుధవారం ఎన్‌జివో భవన్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎన్‌జిఒ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మన్నేపల్లి.పెంచలరావు,నాయుడు. వెంకటస్వామి హాజర యయ్యారు. ఎపి ప్రభుత్వ ఉద్యోగుల ఫెడరేషన్, హెల్త్ అడ్మినిస్ట్రేషన్ మెడికల్ సర్వీసెస్ అసోసియేషన్ నెల్లూరు జిల్లా శాఖల టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరణ కలెక్టరేట్ ఆవరణంలోని తిక్కన భవన్‌లో నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా కలెక్టర్ కెవిఎన్ చక్రధర్‌బాబు, జెడ్‌పి చైర్మన్ ఆనం అరుణమ్మ, ఎంఎల్‌సి బల్లి కళ్యాణ చక్రవర్తి, మేయర్ పొట్లూరు స్రవంతి జయవర్ధన్‌లు హాజరయ్యారు.

డాక్టర్ శశికాంత్‌కు అభినందనలు

నెల్లూరు :న కేంద్ర మంత్రిత్వ హోంశాఖ, నేషనల్ ఫోరెన్సిక్ సైన్స్స్ యూనివర్శిటీ, డైరెక్టరేట్ ఆఫ్ ఫోరెన్సిక్ సైన్స్స్ సర్వీసెస్ సంయుక్తంగా ఇచ్చిన పిలుపులో భాగంగా దేశ వ్యాప్తంగా నిర్వహించిన ఆర్టికల్ కాంపిటీషన్‌లో విశేష ప్రతిభను కనపరిచిన నగరానికి చెందిన ఏసి సుబ్బారెడ్డి మెడికల్ కళాశాలకు ప్రసంశలు వెల్లువెత్తాయి. దేశ వ్యాప్తంగా 8 వేల ఆర్టికల్స్ పోటీ పడగా, ఉమ్మడి తెలుగు రాష్ట్రాలకు గాను 90 ఆర్టికల్స్ ఎంపికైనట్లు నిర్వాహకులు ప్రకటించారు. వాటిలో నగరానికి చెందిన ఏసీ సుబ్బారెడ్డి మెడికల్ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ డా. జెడ్.శశికాంత్ పంపిన 1. చట్టం నుంచి ఎవరూ తప్పించుకోలేరు' ఉంది.. ఫోరెన్సిక్ అసోసియేట్ ప్రొఫెసర్ డా. జెడ్.శశికాంత్ కు పలువురు అభినందనలు తెలిపారు.

వలంటీర్ పోస్టులకు దరఖాస్తులు

ప్రజాశక్తి-వలేటివారిపాలెం : గ్రామాల్లో ఖాళీగా ఉన్న వాలంటీర్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వా నిస్తున్నట్లు ఎంపిడిఒ షేక్ రఫీక్ అహ్మద్ బుధవారం తెలిపారు. కలవళ్ల గ్రామంలో ఒకటి, అంకభూపాలపురం సచివాలయ పరిధిలో రెండు పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. ఆసక్తి కలిగిన వారు ఈ నెల 18వ తేదిలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. అర్హులు 20,21వ తేదిల్లో వివిపాలెం ఎంపిడిఒ కార్యాలయంలో ఇంట ర్వ్యూలు నిర్వహించనున్నారు.

ఆయా పోస్టు భర్తీకి నోటిఫికేషన్

ప్రజాశక్తి-వలేటివారిపాలెం :మండల పరిధిలోని అత్తింటివారిపాలెం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం నందు ఆయా పోస్టు ఖాళీగా ఉంది. ఆ పోస్టు భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది. ఈ మేరకు స్త్రీ శిశుసంక్షేమ శాఖ కొండపి ప్రాజెక్టు కార్యాలయం అధికారులు పత్రికా ప్రకటన విడుదల చేశారు. అర్హులైన వారు ఈ నెల 24వ తేదిలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. పదో తరగతి పాసై, వివాహిత అయి, 35 ఏళ్లలోపు వయసు కలిగి ఉండాలని సూచించారు.

'గెజిట్'ను ఉపసంహరించుకోవాలి : సిపిఎం

ప్రజాశక్తి -కందుకూరు: మండలంలోని చేవూరు, రావూరు రామాయపట్నం గ్రామాల్లో పోర్టు నిమిత్తం సేకరిస్తున్న భుములను ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా సోమవారం కలెక్టర్ గజిట్ విడుదల చేయడం సరికాదని సిపిఎం గుడ్లూరు మండల కమిటీ ఆక్షేపించింది. ప్రభుత్వం నిర్వహించిన గ్రామ సభలలో ఏక గ్రీవంగా తమ భూములు తామ ఇవ్వము, ఇస్తే జీవనాధారం కోల్పోతామని, మొత్తుకున్నా ఆ వారి మొర ఆలకిం చకపోవడాన్ని తప్పుబట్టింది. 70శాతం ప్రజల ఆమోదం తీసుకోవాలని, 2013 భూసేకరణ చట్టం చెబుతుందన్నారు.అయినా ప్రజాభిప్రాయాలను పరిగణలోకి తీసుకోకుండా గెజిట్ విడుదల చేయడం సరికాదని ఆ పార్టీ మండల కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు, మండల నాయకులు నూతల పాటి వేంకటేశ్వర్లు, ఎం జాలయ్య, కొట్టే వెంకయ్య, చేవూరు శాఖా కార్యదర్శి ఇరు వూరు బ్రహ్మయ్య పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే గెజిట్‌ను వెనక్కు తీసుకోవాలన్నారు.

తాగునీటి సరఫరాపై పరిశీలన

ప్రజాశక్తి -కందుకూరు : కందుకూరు 23వ వార్డులో పారిశుధ్యం, తాగునీటి సరఫరాపై బుధవారం కమిషనర్ ఎస్ మనోహర్ పరిశీలన చేశారు. తడి, పొడి చెత్త కార్యక్రమంపై కరపత్రాల పంపిణీ ద్వారా అవగాహన కల్పించారు. షాపుల యజమానులకు ప్లాస్టిక్ వాడొద్దని సూచించారు. డిఇఇ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి -కందుకూరు :ఇటీవల కందుకూరులో నారా చంద్రబాబు నాయుడు సభలో జరిగిన తొక్కిసలాటలో మృతిచెందిన 8 మంది కుటుంబాలకు అండగా నిలబడాలని ఉద్దేశ్యంతో ప్రతి కుటుంబానికి కందుకూరు ఎంఎల్ఎ పోతుల రామారావు రూ. 50వేలు అందజే యాలని నిర్ణయించుకున్నారు. అందులో భాగంగా కందు కూరు చిలకపాటి మధు చెల్లెలు ఈదూమూరి రాజేశ్వరి ఇంటికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆయన రూ. 50వేల చెక్కును కుటుంబ సభ్యులకు బుధవారం అందజేశారు. మాజీ శాసనసభ్యులు పోతుల రామారావు, పోతుల ప్రసాద్, ఉన్నం వీరాస్వామి, ఉప్పుటూరి శ్రీనివాసరావు, చిలకపాటి మధు పాల్గొన్నారు.



ఆర్థిక సాయం అందజేస్తున్న మాజీ ఎంఎల్ఎ పోతుల రామారావు

గ్రేడింగ్‌పై అవగాహన

ప్రజాశక్తి -కందుకూరు : పక్వానికి వచ్చిన పొగాకు ఆకులు రెలిచి క్యూరింగ్ చేయడం ద్వారా నాణ్యమైన దిగుబడులు పొందవచ్చునని పొగాకు రైతులకు కందుకూరు రెండో వేలం కేంద్రం నిర్వహణ అధికారి కె రాజగోపాల్ సూచించారు. బుధవారం మండలంలోని విశ్వనాధపురం గ్రామంలో పొగాకు రైతులకు ఆకు రెలుచుట క్యూరింగ్, రీడింగ్స్, గ్రేడింగ్ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. రాజగోపాల్ మాట్లాడుతూ క్యూరింగ్, గ్రేడింగ్ సమయాల్లో పొగాకులో అన్ని పదార్థాలు కలవకుండా చూసుకోవాలని సూచించారు. ఐటిసి మేనేజర్ సునీల్, సోహెల్, జిపిఐ ప్రతినిధి రాజు, పోలిశెట్టి కంపెనీ నుంచి రామాంజనేయులు, అలయన్స్ కంపెనీ నుంచి వెంకటేశ్వర్లు, క్షేత్రాధికారి శ్రీహర్ష, రైతు ప్రతినిధులు తాడికొండ రమణయ్య, బత్తిన నాగేశ్వరావు ఉన్నారు.

'గడప గడపకు మన ప్రభుత్వం'

ప్రజాశక్తి -ఉలవపాడు :గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా బుధవారం చాగొల్లు గ్రామంలో ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి పాల్గొన్నారు. ఆయన గడపగడపకు తిరుగుతూ పేదలకు సంక్షేమ పథకాలు అదుతున్నాయలేవ అని తెలుసు కున్నారు. గ్రామ సచివాలయంలో మండలం స్థాయి అధికారులకు సచివాలయ సిబ్బందితో స్థానిక సమ్యసపై సమీక్ష సమావేశం నిర్వహించారు. యంపిడిఓ చెంచమ్మ, తహసీల్దార్ యస్ కె యం డి.హుస్సేన్ ,పి ఆర్ ఏఇ కోటేశ్వరరావు ,ఏఇ రసూల్ భాష ,ఎఓ జ్యోతి ,హుసింగ్ ఏఈ గౌస్ భాష ,విద్యుత్ ఎఇ నరసింహ రావు, స్థానిక సర్పంచ్ లతా ,చంద్రశేఖరు, సచివాలయం సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి భార్కారావు పాల్గొన్నారు. మండలానికి చెందిన మాజీ రాష్ట్ర వడ్డెర సంఘం అధ్యక్షులు ప్రస్తుత జాతీయ వడ్డెర సంఘం అధ్యక్షులు శ్రీశైలం బోర్డు మెంబర్ తన్నీరు ధర్మరాజు (వెంకటేశ్వరరావు) నేడు చాగల్లు లో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డిని, నియోజకవర్గ పరిశీలకులు కొమ్మూరు కనకారావుని కలిసి శ్రీశైలం దేవస్థానం నూతన క్యాలెండర్‌ను, ప్రసాదం అందజేశారు.



సమస్యలు తెలుసుకుంటున్న ఎంఎల్ఎ

రాజాకు నివాళి

ప్రజాశక్తి - కందుకూరు :కందుకూరు తొక్కిసలాట దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన పట్టణంలోని గుర్రంవారిపాలెం ప్రాంతానికి చెందిన కాకుమాని రాజా దశదినకర్మ బుధవారం జరిగింది. పలువురు టిడిపి నాయకులు కార్యక్రమానికి హాజరై రాజాకు నివాళులర్పించారు. పట్టణ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఉప్పుటూరి శ్రీనివాసరావు, నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు నాదెండ్ల వెంకట సుబ్బారావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, పట్టణ ఉపాధ్యక్షుడు వడ్డెళ్ళ రవిచంద్ర, 32 వ వార్డు అధ్యక్షుడు ముప్పవరపు వేణు, పొడపాటి సుధాకర్, మణికే మాల్యాద్రి ఉన్నారు.

'ప్రకాశం'లో సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి -కందుకూరు : సంక్రాంతిని పురష్కరించుకుని కాలేజీలో సిబ్బంది నూతన వస్త్రాలు ప్రదానం చేసినట్లు ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ కరస్పాండెంట్ కంచర్ల రామయ్య పేర్కొన్నారు. బుధవారం ఈ కార్యక్రమాన్ని కాలేజీలో నిర్వహిం చామన్నారు. విద్యార్థులు, సిబ్బంది సంక్షేమం కోసం ఏటా లక్షలాది రూపాయలు వెచ్చిస్తున్నామని డైరెక్టర్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ సి.హెచ్. రవికుమార్ మాట్లాడుతూ క్రమం తప్పకుండా ప్రతి సంక్రాంతికి అందరికీ నూతన వస్త్రాల కోసం లక్షల వెచ్చించి సిబ్బందిని యాజమాన్యం కుటుంబ సభ్యులుగా చూసుకోవడం సంతోషకరమ న్నారు. వైస్ ప్రిన్సిపాల్ వి. హరిబాబు, అకడమిక్స్ ఇన్ చార్జ్ ఎస్.యం. మీరావలి, ప్రకాశం ఏ. ఓ జి .ప్రసాద్ చైర్మన్ కంచర్ల ధనలక్ష్మి పిల్లలతో సహా కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. పట్టణంలోని సంస్కృతి పాఠశాలలో బుధవారం ముందస్తు సంక్రాంతి వేడుకలను నిర్వహించారు. ముగ్గులు పోటీలు, గాలి పటాల పోటీలు, సాంప్రదాయ వేషధారణ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ఛైర్మన్ కొంకా చంద్రశేఖర్ మాట్లాడారు. చైర్మన్ కొంకా చంద్రశేఖర్, ప్రిన్సిపాల్ పి.శ్రీనివాసులు శుభాకాంక్షలు తెలిపారు.

'టిఆర్ఆర్'లో..స్థానిక టి.ఆర్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు బుధవారం నిర్వహించారు. సమావేశానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎమ్. రవికుమార్ మాట్లాడారు. సంస్కృతిని పరిరక్షించుకోవాలన్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ కె. అంజమ్మ మాట్లాడారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ , డాక్టర్ నరేంద్ర ఏడుకొండలు , మహిళా సాధికారత విభాగం కన్వీనర్ శ్రీమతి షానాజ్ బేగం పాల్గొన్నారు.

నెల్లూరు : కొండాయపాళెం ప్రాంతంలోని నగర పాలక ప్రాథమిక పాఠశాల లో బుధవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు ప్రధానో పాధ్యాయుడు ఎం భాస్కర్ రావు ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ముఖ్య అతిథులుగా సమగ్ర శిక్ష అభియాన్ అడిషనల్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ చందవరం ఉషారాణి, 20వ డివిజన్ కార్పొరేటర్ సతీమణి చేజర్ల కవిత విచ్చేసి రంగవల్లుల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు , వారి తల్లులకు బహుమతులు అందజేశారు.సమగ్ర శిక్ష అభియాన్ అడిషనల్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ చందవరం ఉషారాణి ,హెచ్ఎంఎం భాస్కర్ రావు మాట్లాడారు.

ఉలవపాడు :ఉలవపాడు మండలంలోని శ్రీసాయి హై స్కూల్లో సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. సాయి స్కూల్ కరస్పాండెంట్ కేశవరపు వెంకట శేషమ్మ మాట్లాడారు.

తోటపల్లిగూడూరు :మండలంలోని సౌత్ అములూరులోని ప్రాథమికొన్నత పాఠశాలలో బుధవారం ముందస్తు సంక్రాతి సంబరాలు నిర్వహించారు. ఉపాధ్యాయులు షేక్. అహ్మద్ బాషా పర్యవేక్షణ లో ఈ వేడుకలు జరిగాయి. ముఖ్య అతిథిగా సర్పంచ్ చెరు కూరు సరళ హాజరై మాట్లాడారు.ఉపాధ్యాయులు ఎ. సుభాషిణి, కె. వసంత లక్ష్మి, సచివాలయం సిబ్బంది సునీజ, గ్రామస్తులు తెలిపారు. ప్రధా నోపాధ్యా యులు బి. రామానుజయ్య



కందుకూరులో...



కందుకూరులోని ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాలలో సిబ్బందికి నూతన వస్త్రాలు అందజేస్తున్న కంచర్ల రామయ్య

విద్యార్థులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

పొదలకూరు :పట్టణంలోని నారాయణ ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో బుధవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు. విద్యార్థులు ముగ్గులు వేసి నత్యాలతో ఆకట్టుకున్నారు. డా.రమేష్, నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ విజయభాస్కరరెడ్డి విద్యార్థులకు సంక్రాంతి ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. .ప్రిన్సిపాల్ తులసి ఉన్నారు.

శ్రీ గాయత్రి విద్యామందిర్‌లో..పట్టణంలోని శ్రీ గాయత్రి విద్యామందిర్ లో బుధవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు వైభవంగా నిర్వహించారు.కరస్పాండెంట్ చైతన్య కుమార్ రెడ్డి, ప్రిన్సిపాల్ చంద్రబాబు సంక్రాంతి పండుగ విశిష్టత గురించి వివరించారు.

నాగార్జున స్కూల్లో..పొదలకూరు పట్టణంలోని నాగార్జున హైస్కూల్ లో బుధవారం సాయంత్రం ముందస్తు సంక్రాంతి సంబరాలు వైభవంగా నిర్వహించారు.. సంబరాల్లో భాగంగా విద్యా ర్థులకు ముగ్గుల పోటీలను నిర్వహించారు.ఈ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలకు బహుమతులను అందజేశారు. పాఠశాల అడ్వైజర్ ఎన్ బాల సుబ్రమణ్యం, ప్రిన్సిపాల్ లక్ష్మీ దుర్గ ఉన్నారు.

అమరావతి స్కూల్లో..పట్టణంలోని అమరావతి లిటిల్ చాంప్స్ స్కూల్లో చిన్నారులు ముగ్గులు వేశారు. మంగళవారం జరిగిన ముందస్తు సంక్రాంతి సంబురాలను కరస్పాం డెంట్ కె.సురేష్ ఆధ్వర్యంలో కన్నుల పండువగా నిర్వహించారు.

ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలని కష్ణపట్నం సర్కిల్ సిఐ వేమారెడ్డి వెల్లడించారు. బుధవారం ఆదాని కష్ణపట్నం పోర్టులో నిర్వహించిన రోడ్డు భద్రతా వారోత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్‌ను తప్పనిసరిగా పాటించాలన్నారు టు వీలర్ డ్రైవింగ్ చేసే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కోరారు. ఫోర్ వీలర్ డ్రైవింగ్‌లో తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలన్నారు. డ్రైవింగ్ చేసే సమయంలో సెల్ ఫోన్ మాట్లాడవద్దన్నారు. మద్యం, మత్తు పదార్థాలను సేవించి డ్రైవింగ్ చేయరాదని తెలిపారు. పరిమితి వేగంతో ప్రయాణం చేయాలని కోరారు. 87శాతం ప్రమాదాలు తలకు గాయాల వలన మతి చెందుతున్నారని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలు వలన దేశంలో ఏడాదిలో సుమారు 1,55,000 మంది మతి చెందుతున్నారని ఎక్కువగా యువతరం 25 సంవత్సరాల లోపు వారు 70 శాతం ప్రమాదాలు వల్ల మతి చెందుతున్నారన్నారు. రోడ్డు ప్రమాదాలు నివారణ కోసం ప్రతి ఒక్కరూ తమ పిల్లలకు భద్రత గురించి వివరించాలన్నారు. అదాని కష్ణపట్నం పోర్టు ఉద్యోగులకు కార్మికులకు ఆయన రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాలు నివారణ కోసం పోర్టు ఉద్యోగులచే ప్రతిజ్ఞ చేయించారు. రోడ్డు భద్రత వారోత్సవాలు సంబంధించిన కరపత్రాలను ఈ సందర్భంగా విడుదల చేశారు. అనంతరం భద్రత వారోత్సవాలు ర్యాలీని మోహిత్ షేకావత్, అడ్మిన్ హెడ్ గణేష్ శర్మ, సేఫ్టీ హెడ్ రామకష్ణ, సెక్యూరిటీ హెడ్ వెంకటేష్ భాస్కర్, ప్రారంభించారు. కార్యక్రమంలో సెక్యూరిటీ డిజిఎం దివ్య ప్రణీత్ రామానంద యాదవ్, మనోహర్ బాబు, సిహెచ్ శ్రీనివాస్, గంగాసతీష్, రవీంద్రనాథ్, కష్ణపట్నం ఎస్ఐ అంజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



బీద రవిచంద్రకు 'ఇంటూరి' శుభాకాంక్షలు

ప్రజాశక్తి -కందుకూరు : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ బీద రవిచంద్ర పుట్టినరోజు సందర్భంగా హైదరాబాద్‌లో ఆయనను కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు కలిశారు. ఆయనకు ఇంటూరి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

పోతిరెడ్డిపాలెంలో యథేచ్ఛగా మట్టి అక్రమ రవాణా

-మితిమీరిన వేగంతో ట్రాక్టర్లు

-భయాందోళనలో ద్విచక్ర వాహనదారులు

-అతివేగంతో బోల్తాపడిన ట్రాక్టర్

ప్రజాశక్తి-కోవూరు :మండలంలోని పోతిరెడ్డి పాలెం గ్రామంలో మట్టి అక్రమ రవాణా యథేచ్ఛగా జరుగుతోంది. అధికారులు పట్టీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. బుధవారం సాలుచింతల వద్ద మితిమీరిన వేగంతో ట్రాక్టర్ బోల్తా పడింది. ఆ సమయంలో ఏ వాహనం రాలేదు కాబట్టి సరిపోయింది. లేకుంటే పెద్ద ప్రమాదం జరిగేది. ఆప్రాంత స్థానికులు ట్రాక్టర్ డ్రైవర్‌ను అతి వేగంతో తోలడం కరెక్టు కాదని అడగగా "నా ఇష్టం" అని సమాధానం చెబుతున్నాడు. స్థానికులు అడ్డుకుంటే మీ దిక్కున్న చోట చెప్పుకోండని ట్రాక్టర్ డ్రైవర్లు అంటున్నారు. మాతో పెటుకుంటే మీ అంతు చూస్తామని ట్రాక్టర్ డ్రైవర్ అంటున్నాడు. స్కూళ్లకు వెళ్లే చిన్నారులు, ఆఫీసులు కెళ్లే వారు భయాందోళనకు గురవుతు న్నారు .ట్రాక్టర్లు వెళ్లే స్పీడ్, శబ్దాలకు ఇబ్బందికరంగా ఉంటుందని స్థానికులు అంటున్నారు. వైసీపీ నాయకుల అండదండలతో ఈ మట్టి మాఫియా జరుగుతున్నా ఏ అధికారి పట్టించుకున్న పాపాన పోలేదు. ప్రజలు ప్రశ్నిస్తే వారిని ట్రాక్టర్ డ్రైవర్లు బెదిరిస్తున్నారని స్థానికులు అంటున్నారు. వైసీపీ నాయకుల దెబ్బకి అధికారులు కూడా పనిచేయలేకపోతున్నామని చెబుతున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు, పాలకులు మట్టి మాఫియాను అరికట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.



బోల్తాకొట్టిన ట్రాక్టర్‌ను ప్రొక్లెయిన్‌తో తొలగిస్తున్న దృశ్యం

సంక్రాంతి క్రీడా పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని చుంచులూరు మాజీ సర్పంచ్ ముద్దులూరు వెంకటరాజు స్మారక సంక్రాంతి క్రీడా పోటీలను ప్రముఖ రాజకీయ నాయకులు ఎస్.వి.సుబ్బరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన పల్లె పండగ సంక్రాంతి సాంప్రదాయమైన వాతావరణంలో జరుపుకోవడంలో భాగంగా ఈ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని, క్రీడలు మానసిక శారీరక వికాసానికి ఎంతగానో దోహదం చేస్తాయని, క్రీడలతో మానవ సంబంధాలు మెరుగుపడతాయన్నారు. కార్యక్రమంలో చుంచులూరు సర్పంచ్ బీలపోగు చామంచయ్య, మాజీ సర్పంచులు దువ్వూరు జయదేవ్, యలగాల వెంకటేశ్వర్లు, విశ్రాంత మండల విద్యాశాఖ అధికారి జొన్నా సత్యనారాయణ, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు కలిశెట్టి వెంకట రమణయ్య, విశ్రాంత హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ బీర్ల రామకృష్ణారెడ్డి, మోహన్ రాజు, నాగరాజు, బత్తలపల్లి రోశిరెడ్డి, కోట విజయభాస్కర్ రెడ్డి, ఇందూరు విష్ణుకుమార్‌రెడ్డి, కలిశెట్టి రాజేంద్రకుమార్, కర్యావుల రమణయ్య, దయాకర్‌రెడ్డి, యల్లంరాజు కృష్ణంరాజు, చుంచులూరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్, సురభిబోయిన శేషయ్య, ఈదల కొండయ్య, మహమ్మద్ రఫీ, బాసిరెడ్డి శివ, సుమన్, వనం నరసింహులు, కూరాకు కృష్ణయ్య, తంగేడుపల్లి శ్రీను, సుబ్బయ్య, బోటిక శ్రీనివాసులు, వెంకటేశ్వర ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : మాజీ శాసనసభ్యులు పొన్నబోయిన చెంచురామయ్య, వత్సలమ్మ జ్ఞాపకార్థం వారి కుమారులు టిడిపి నాయకులు జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి పొన్నబోయిన చెంచుకిషోర్ ఆయన సతీమణి లక్ష్మి సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పున్నూరు పంచాయతీ పరిధిలోని గిరిజన కుటుంబాలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి కోవూరు ఇన్‌ఛార్జి పొలంరెడ్డి దినేష్‌రెడ్డి విచ్చేశారు. టిడిపి మండల అధ్యక్షులు రావెళ్ల వీరేంద్రచౌదరి, జిల్లా అధికార ప్రతినిధి చెముకుల కృష్ణచైతన్య, సీనియర్ నాయకులు కొండూరు సుధాకర్ రెడ్డి, గంపల అనిల్, సుమన్‌యాదవ్, కృష్ణ పాల్గొన్నారు.

పూడికతీత పనులు పరిశీలన

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్ : మండలంలోని మహిమలురులోని కాల్వ పూడికతీత పనులను బుధవారం ఎంపిడిఒ సి.శ్రీనివాసులు పరిశీలించారు. గ్రామ ప్రజలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మహిమలూరులోని పలు ప్రాంతాలలో పర్యటించి అక్కడ చేసిన బ్లీచింగ్ కార్యక్రమాలను పరిశీలించారు. గ్రామంలో పారిశుధ్య నిర్వహణ సక్రమంగా ఉండాలని, దోమల నివారణకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆయన పంచాయతీ కార్యదర్శి పి.భాస్కర్‌కు ఆదేశాలు ఇచ్చారు. కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ పి.చంద్రశేఖర్, మహిళా పోలీసు నాగేంద్రమ్మ పాల్గొన్నారు.

కుడితిపాలెంలో భూ సర్వే

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : కేంద్ర ప్రభుత్వం సహకారంతో వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు చట్టాన్ని అనుసరించి మండలంలోని కుడితిపాలెం గ్రామంలో బుధవారం రెవెన్యూ అధికారులు భూ సర్వే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైసిపి మండల అధ్యక్షులు మావులూరి శ్రీనివాసులురెడ్డి విచ్చేసీ స్విచ్ ఆన్‌చేసి భూ సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో కుడితిపాలెం సర్పంచ్ నాయుడు సురేష్, మెట్ట వెంకటరామిరెడ్డి, సబ్జాన్, సుధాకర్, రవి, నారాయణ, విఆర్ఒ, సర్వేయర్ పంచాయతీ సెక్రెటరీ, తదితరులు పాల్గొన్నారు.

13న వాలీబాల్ టోర్నమెంట్

ప్రజాశక్తి-ఉదయగిరి : ఎబిఎం కాంపౌండ్‌లో సంక్రాంతి సంబరాలు సందర్భంగా ఎం.వి.ఆర్. వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు ఎంపిపి మూలే పద్మజా వినయ్‌రెడ్డి తెలిపారు. పోటీల్లో పాల్గొన్న విజేతలకు మొదటి బహుమతి రూ.20.116 రెండవ బహుమతి రూ.10.116 ఇస్తారన్నారు. ఈ పోటీలకు సంబంధించి అంపైర్లదే తుది నిర్ణయం ఉంటుందన్నారు. జట్లు ఎంట్రీ ఫీజు రూ.500 చెల్లించాలన్నారు. ఇతర వివరాల కోసం 7569822952, 8919583023 ఫోన్ నెంబర్లకు సంప్రదించాలన్నారు.

పేదలకు దుప్పట్లు అందజేత

ప్రజాశక్తి-కావలి : రేపల్లె పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ విజయ్‌చంద్ర తల్లి సాలెమ్మ ద్వితీయ వర్థంతి సందర్భంగా బుధవారం 17వ వార్డు, బుడంగుంటలోని నిరుపేద గిరిజనులకు 100 మందికి దుప్పట్లు, లడ్లు, బిర్యానీ పాకెట్స్, హ్యాపీ సేవాసంస్థ ఆధ్వర్యంలో అందించారు. సంస్థ గౌరవ అధ్యక్షులు షేక్.ఖాదర్‌బాషా, అధ్యక్షులు సయ్యద్ ఘనీబాషా, సలహాదారులు చేవూరి.ప్రభయ్య, కుమ్మరికుంట.అనిల్ కుమార్, శివకుమార్, షేక్.షాహుల్, విజయ్‌చంద్ర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

లాల్ బహదూర్ శాస్త్రి వర్ధంతి

ప్రజాశక్తి-కావలి : డాక్టర్ రామ్‌సెంటర్ విశ్వోదయ ఆధ్వర్యంలో పుచ్చలపల్లి చిన్నమ్మ ఆరోగ్య సదనం సహకారంతో బుధవారం మాజీ ప్రధానమంత్రి లాల్‌బహదూర్‌శాస్త్రి వర్ధంతి రామమూర్తిపేటలోని మన్సిపల్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించారు. డాక్టర్ రామ్‌సెంటర్ చైర్మన్ మనోహరరెడ్డి, డైరెక్టర్ తాతిరెడ్డి, సామాజిక కార్యకర్త మాలకొండారెడ్డి, టీచర్లు రాజ్యలక్ష్మి, సృజన, ఖాదర్ బాషా, స్కూల్ కమిటీ వైస్‌చైర్మన్ మాధవి పాల్గొన్నారు.

దళితులకు న్యాయం జరిగే వరకూ పోరాటం

ప్రజాశక్తి-కావలి

నియోజకవర్గంలో దాడికి గురైన దళితులకు న్యాయం చేసేంత వరకు ఈ ఉద్యమం ఆగదని కావలి అఖిలపక్ష నేతలు తాళ్లూరు మాల్యాద్రి (సిపిఎం), దామా అంకయ్య (సిపిఐ), జ్యోతి బాబూరావు (టిడిపి), కరవది భాస్కర్ (సిపిఐ ఎంఎల్), సాయి విఠల్ (జనసేన) ఆరోపించారు. బుధవారం పట్టణంలోని జర్నలిస్ట్ క్లబ్‌లో వారు మాట్లాడుతూ దళితులపై జరిగిన దాడులలో పోలీస్ వైఫల్యం లేదనటం హాస్యాస్పదంగా ఉందన్నారు. కొండాపురం మండలం రామంజపురంలో ఓ దళిత బాలికపై అత్యాచారం జరిగితే ఆనాటి డిఎస్‌పి ప్రసాద్, అత్యాచారం జరగలేదంటే, మెడికల్ రిపోర్టులో జరిగినట్లు వచ్చిందన్నారు. అత్యాచారానికి గురైన బాలిక తనపై అత్యాచారం చేసింది నలుగురు అని చెప్తున్నా ఇంతవరకు ఒకరినే అరెస్ట్ చేయటానికి కారణం తెలపాలని పోలీసులను కోరారు. అలానే ముసునూరులో దళిత యువకుడు కరుణాకర్ ఆత్మహత్య చేసుకుంటే, అఖిలపక్షం పోరాటం చేస్తే, కేసును ఫైల్ చేశారన్నారు. అలానే ఎంఎల్‌ఏ, పోలీసుల వేధింపుల కారణంగా పైడి హర్ష ఆత్మహత్యా యత్నం చేస్తే పైడి హర్షపైనే కేసు నమోదు చేశారని వాళ్ల భార్య, అతని తల్లి ఇచ్చిన ఫిర్యాదుపై ఇంత వరకు చర్యలు లేవన్నారు. అది మరవకముందే ఉలవపాళ్ల పెట్రోల్ బంకులో పనిచేస్తున్న గోచిపాతల తేజపై వైసిపి నేతలు మహేనాయుడు ఆయన అనుచరులు కాళ్లతో, కర్రలతో, రాడ్డులతో దాడి చేస్తే 307 కేసు బుక్ చేయకుండా స్టేషన్ బెయిల్ ఇవ్వటం ఇది జిల్లా ఎస్‌పికి కనబడటం లేదా? అన్నారు. పైడి హర్ష విషయంలో పూర్తిగా ఎంఎల్‌ఏ, పోలీసులే కారణమన్నారు. వారిపై ఇంత వరకు కేసు ఎందుకు బుక్ చేయలేదో తెలపాలన్నారు. ఇలా దళితులపై దాడులు జరిగినా పోలీస్ వ్యవస్థ న్యాయం చేయకపోవడం వల్లే చలో కావలి పిలుపు నిస్తే ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు లేకుండా ప్రభుత్వం, పోలీసులు చేస్తున్నారన్నారు. జీఓ నెంబర్ 1 తీసుకొచ్చి ఈ ప్రభుత్వం బ్రిటీష్ పాలనను కొనసాగించాలంటే అది కుదరదన్నారు. ఈ సందర్భంగా చలో కావలి కార్యక్రమానికి పోలీసులు ఎన్ని అడ్డంకులు కల్పించినా జయప్రదం చేసిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. అలానే దళితులపై దాడులకు ప్రేరేపించిన, చేసిన వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకొనే వరకు ఈ ఉద్యమం ఆగదని తెలిపారు. కార్యక్రమంలో సుర్యప్రకాష్, శివ, మురళి, అజయ్, రవి, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అఖిల పక్ష నేతలు

మా భూములిప్పించండి సారూ..

- తహశీల్దార్ కార్యాలయం ఎదుట రైతులు ఆందోళన
- ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని కండ్రిక గ్రామానికి చెందిన అధికార పార్టీకి చెందిన నాయకులు తమ భూములను కబ్జా చేశారని తమ భూములను తమకే ఇప్పించాలని గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ 1976వ సంవత్సరంలో 898,899,900గ్రామ సర్వే నెంబర్‌లోని సిజెఎఫ్‌ఎస్ భూములను ఒక్కో రైతుకు 2.50నుండి 3ఎకరాల వరకు సెంట్రల్ జాయింట్ ఫార్మింగ్ సొసైటీ (ఆర్‌డిఒ) డీ ఫారాలు మంజూరు చేశారని తెలిపారు. అప్పటి నుండి తాము సాగుచేసుకుంటూ తమ అధీనంలో ఉన్నాయని రైతులు తెలియజేశారు. 2012 లో భూ కబ్జా దారులు ఆక్రమించేందుకు ప్రయత్నించగా అడ్డుకున్నామన్నారు. 2018లో అప్పటి ఆర్‌డిఒ రైతులకు నోటీసులు అందజేసి సిజెఎఫ్‌ఎస్ భూములను రద్దుచేసి ప్రభుత్వ భూముల కింద కొందరికి పట్టాలు మంజూరు చేయగా, మరికొందరికి ఇవ్వలేదని అప్పటి నుండి ఇప్పటివరకు రైతులు తెలిపారు. ఈ భూములు నెల్లూరు-ముంబై జాతీయ రహదారికి పక్కనే ఉండి అధిక ధరలు ఉండడంతో భూములపై అధికార పార్టీ నాయకుడు కన్నేసి తమను ఇబ్బందులకు గురిచేస్తూ, భూములోకి వెళ్తే అక్రమ కేసులు బనాయిస్తున్నారని వాపోయారు. ఇదే విషయంపై జిల్లా జాయింట్ కలెక్టర్‌ను కలిసి, భూమి పత్రాలు చూపగా, పొలం చేసుకోండని తెలిపారు. అయినా కబ్జాదారులు వేధిస్తుండగా పలుమార్లు తహశీల్దార్‌ను కలువగా పిలిపించి న్యాయం చేస్తామన్నారు. ఇప్పటికీ పట్టించుకోలేదన్నారు. తమ భూములు ఇప్పించి, ఆక్రమణదారునిపై చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేశారు.


న్యాయం కోసం తహశీల్దార్ కార్యాలయం వద్ద మొరపెట్టుకుంటున్న రైతులు

బీద రవిచంద్ర జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-అల్లూరు



స్థానిక నూకలపాటి వారి కళ్యాణ మండపంలో బుధవారం టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర 53వ జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయగా పలువురు కార్యకర్తలు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. భారీ కేక్‌కట్ చేసి అభిమానులకు పంచి పెట్టి అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కార్యకర్తలు మాట్లాడుతూ నమ్ముకున్న కార్యకర్తల కోసం నిరంతరం శ్రమించే గొప్ప మానవతా మూర్తి అని కొనియాడారు. నాయకులు బీదగిరిధర్, బండి శ్రీనివాసులురెడ్డి, బుల్లా కృష్ణారెడ్డి,అరగల రమణయ్య, అంబటి రాజేంద్ర చెంతాటి రాజశేఖర్‌బాబు, కావలి జగన్మోహన్‌రావు తదితరులున్నారు.



ప్రజాశక్తి-ఉదయగిరి : తెలుగుదేశం పార్టీలో అత్యున్నత స్థానాలు చేరి అష్ట ఐశ్వర్య ఆయురారోగ్యాలతో ఉండాలని మండల కన్వీనర్ చింతనబోయిన బయన్న జాతీయ ప్రధాన కార్యదర్శి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం స్థానిక బస్టాండ్ సెంటర్లో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర జన్మదిన వేడుకలను టిఎన్‌ఎస్‌ఎఫ్ నాయకులు చింతనబోయిన శివకృష్ణా యాదవ ఆధ్వర్యంలో నాయకులు అభిమానులు స్థానికులు మండల నాయకులతో నిర్వహించారు. కార్యక్రమంలో బిసిసెల్ అధ్యక్షుడు బడబాగ్ని నరసింహారాజు, నాయకులు ఖాన్‌సా, బొజ్జ నరసింహులు, ఎస్‌సిసెల్ అధ్యక్షుడు నల్లిపోగు రాజా మా బాషా, మండల ఉపాధ్యక్షుడు నల్లిపోగు నరసింహులు, కాంతారావు, మట్ల నాగయ్య, సుబ్బారెడ్డి, జానీ, తిరుపతి, సంధాని, వెంకటస్వామి, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉత్తర క్రియలకు హాజరు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ :



అప్పారావు పాలెం గ్రామ వైసిపి నాయకులు చంద్రా హజరత్ నాయుడు తండ్రి చంద్ర పద్మయ్య నాయుడు ఇటీవల మృతి చెందడంతో ఆయన ఉత్తర క్రియలకు బుధవారం ఎంపిపి కేతా వేణుగోపాల్‌రెడ్డి హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలేసి ఘనంగా నివాళులర్పించారు. ఎంపిపితో పాటు జెడ్‌పిటిసి ప్రసన్నలక్ష్మి, ఎంపిడిఒ శ్రీనివాసులు, వైసిపి నాయకులు పెమ్మసాని శ్రీనివాసులు నాయుడు, గొట్టిగుండాల బుజ్జిరెడ్డి, వల్లభనేని రాజేంద్ర తదితరులున్నారు.

సర్వసభ్య సమావేశం వాయిదా

ప్రజాశక్తి-సీతారామపురం : ఎంపిపి చింతరెడ్డి పద్మావతి ఆధ్వర్యంలో బుధవారం జరగాల్సిన మండల సర్వసభ్య సమావేశం కోరం లేక వాయిదా వేయబడిందని ఎంపిడిఒ ఐజాక్‌ప్రవీణ్ తెలిపారు. తదుపరి సమావేశం ఎప్పుడు నిర్వహిస్తామనేది తెలుపుతామన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

ప్రజాశక్తి-ఆత్మకూర్ అర్బన్



మాట్లాడుతున్న ఆర్‌డిఒ కరుణకుమారి

క్రీడలు శరీర దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని విద్యార్థులు చిన్నతనం నుండే క్రీడలపై ఆసక్తిని పెంచుకోవాలని ఆర్‌డిఒ కరుణకుమారి పేర్కొన్నారు. ఆత్మకూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రాష్ట్రస్థాయి 66వ స్కూల్ గేమ్ నెట్ బాల్ అండర్ -19 బాయ్స్ అండ్ గర్ల్స్ టోర్నమెంట్ బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి కేత వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచే క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలన్నారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని క్రీడా పోటీల్లో ప్రతిఒక్కరూ గెలుపు ఓటములను పట్టించు కోకుండా క్రీడ స్ఫూర్తిని చాటాలన్నారు. క్రీడల్లో ముందుకు సాగాలంటే సాధనే ముఖ్యమని తెలిపారు. ఈ పోటీల్లో 10 జిల్లాల నుంచి 240 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ సర్దార్, కౌన్సిలర్ సురా భాస్కర్ రెడ్డి, ఆర్.ఐ. ఓ.మధుబాబు, స్కూల్ గేమ్స్ సెక్రటరీ కే.వేణుగోపాల్ రెడ్డి, షేక్ మహబూబ్ బాషా, ఆర్‌ఐపి గుంటూరు, కావలి డిప్యూటీ హరి ప్రసాద్, ఎంఇఒ నజీర్‌బాషా, రాష్ట్ర వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి ఎన్.ప్రభాకర్, జిల్లా సంఘం కార్యదర్శి థామస్ పీటర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేషాద్రి వాసు, పేరెంట్స్ కమిటీ చైర్మన్ మల్లికార్జున, ఉపాధ్యాయులు పుల్లయ్య ఉన్నారు.

తహశీల్దారు ఏకపక్ష నిర్ణయం

- బాధితులు కూరపాటి, ప్రసాద్ సునంద ఆరోపణ

ప్రజాశక్తి-కావలి

జలదంకి మండలం దాసరి అగ్రహారం గ్రామంలో సర్వే నెంబర్ 927/1,2 లలో ఇరువురి మధ్య పొలం వివాదం కేసు కోర్టులో నడుస్తుంటే, జలదంకి తహశీల్దార్ ఏకపక్షంగా ఒకరికి అనుకూలంగా, తమకు వ్యతిరేకంగా చేస్తూ నియంతలా వ్యవహరిస్తుందని దాసరి అగ్రహారం బాధితులు కూరపాటి ప్రసాద్, సునంద ఆరోపించారు. బుధవారం పట్టణంలోని "జర్నలిస్ట్ క్లబ్"లో వారు మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ 2006 సంవత్సరంలో పసుపు కుంకుమల కింద తన తండ్రి నారా మల్లయ్య జలదంకి మండలం దాసరి అగ్రహారం గ్రామంలో 9 ఎకరాల 60 సెంట్లు భూమి రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చారని కూరపాటి సునంద, మహేష్ తెలిపారు. అయితే 2007 సంవత్సరంలో అదే గ్రామానికి చెందిన మేకల రామయ్య అనే అతను 3 ఎకరాల9 సెంట్లు భూమి తనది అని వస్తే తాము కోర్టుకు వెళ్లామన్నారు. అప్పటి నుంచి ఈ వివాదం కోర్టులో నడుస్తుందని తెలిపారు. అయితే తాజాగా తాము మినుము పంట వేసి ఉంటే తహశీల్దార్ అనుమతితో తన పొలంలో బోర్డులు నాటి, తనపొలం ఉన్న మినుమ పంటను దున్నేశారన్నారు. దీంతో తమకు రూ.2 లక్షలు నష్టం వాటిలిందన్నారు. ఈ విషయాన్ని తహశీల్దారుకు తెలియజేస్తే ఆమె స్పందించ లేదన్నారు. అనంతరం కావలి ఆర్‌డిఒతోపాటు జిల్లా కలెక్టర్‌కు స్పందనలో జరిగిన విషయాన్ని అర్జీ రూపంలో ఇచ్చామన్నారు. కానీ తమకు ఇంతవరకు న్యాయం చేయలేదన్నారు. అసలు కోర్టులో ఉన్న వివాదాన్ని తహశీల్దారు పొలంలో బోర్డులు నాటించి, దున్నేటట్లు చేసే అధికారం ఎవరు ఇచ్చారని ప్రశ్నిస్తున్నామన్నారు. అలానే దీని వెనుక అధికార పార్టీ నేతలతో పాటు విఆర్ఒ, ముదాంకు సంబంధాలు ఉన్నాయన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించక పోతే న్యాయస్థానం ద్వారానే వారికి బుద్ధి చెప్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నారా క్రిష్ణారావు తదితరులున్నారు.



మాట్లాడుతున్న బాధితులు



వలస వాసులకు మెరుగైన వైద్యం

ప్రజాశక్తి-వరికుంటపాడు

జీవనాధారం కోసం ఇతర ప్రాంతాల నుంచి మండలానికి వలస వచ్చిన గిరిజనులకు మెరుగైన వైద్య పరీక్షలు ఎఎన్ఎం సరస్వతి ఎంఎల్‌హెచ్‌పి సరోజ అందించడంపై గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు. బుధవారం మండల పరిధిలోని ఇరువురు ఎస్‌సి కాలనీ ఎస్‌టి కాలనీ సందర్శించి వలస వచ్చిన వారికి ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించి గర్భిణులకు అందించారు. పిల్లలకి చేయాల్సిన వ్యాక్సినేషన్‌ను అందించారు. ఆరోగ్య సిబ్బంది గ్రామాలను సందర్శించి ఎస్‌సి ఎస్‌టిలకు మెరుగైన వైద్యం అందించడంపై గ్రామస్తులు, ఎస్‌టి కాలనీవాసులు, వలసవాసులు ఆరోగ్య సిబ్బందికి కృతజ్ఞతలు తెలుపుతూ వారిని అభినందించారు. ఆరోగ్య సిబ్బంది మెయిల్ అసిస్టెంట్ నర్సారెడ్డి, ఆశ వాలంటీర్ విజయలక్ష్మి, కాలనీవాసులు పాల్గొన్నారు.

సచివాలయాల్లో తనిఖీలు

ప్రజాశక్తి-సీతారామపురం

మండలంలోని అయ్యవారిపల్లి, బసినేనిపల్లి సచివాలయాలను బుధవారం ఎంపిడిఒ ఐజాక్ ప్రవీణ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాజరు రిజిస్టర్, సిబ్బంది విధి నిర్వహణ రిజిస్టర్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్క సచివాలయ సిబ్బంది సచివాలయంలో పనివేళల్లో అందుబాటు లో ఉండాలని, బయోమెట్రిక్ అటెండెన్స్ ఖచ్చితంగా వేయాలని, ఆయుష్మాన్ భారత్ సర్వే పూర్తి చేయాలనీ తెలిపారు.

'ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి'

ప్రజాశక్తి-కొడవలూరు : బుచ్చిరెడ్డిపాలెం మండలం, చెల్లాయపాలెం గ్రామంలో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని టిడిపి కోవూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పొలంరెడ్డి దినేష్‌రెడ్డి నిర్వహించారు. కార్యక్రమంలో పోలంరెడ్డి దినేష్‌తో పాటు ఎం.వి.శేషయ్య, హరికష్ణ, నెల్లూరు ప్రభాకర్ రెడ్డి, కొండయ్య, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ముందస్తు సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి-మర్రిపాడు

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ముందస్తు సంక్రాంతి సంబరాలను ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో రంగవల్లులతో తమ ప్రతిభను చాటారు. ఉపాధ్యాయులు విద్యార్థులు భోగి మంటలు వేసి ముందస్తు సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు. ఈ సంబరాలను పాఠశాలలోవి ధ్యార్థులతో కలిసి జరుపుకోవడం ఆనందంగా ఉందని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : క్రిష్ణంపల్లి హైస్కూలులో బుధవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. విద్యార్థులు కోలాటాలు సంప్రదాయ దుస్తులు ఆకర్షణీయంగా నిలిచి విద్యార్థులు కోలాటం ఆడారు. అనంతరం సంక్రాంతి పండ విశిష్టతను ప్రధానోపాధ్యాయులు డాక్టర్ శివరామిరెడ్డి తెలియజేశారు. కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు డి.రమేష్, పి.శైలజ, కె.రోజారాణి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్ : ఆత్మకూరు పట్టణంలో బాలికోన్నత పాఠశాలలో బుధవారం ముందస్తు సంక్రాంతి వేడుకలు ఉపాధ్యాయులు విద్యార్థులతో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలు పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు జనార్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యార్థులు కోలాటాలు, పండరి భజనలు విద్యార్థులు నడుమ ఎంతో ఉత్సాహంగా చేశారు. పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు జనార్ధన్‌రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ చౌదరి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : దేశంలో ప్రజలు ఎంతో సంతోషంగా జరుపుకునే సంక్రాంతి పండుగను ముందస్తుగా నలంద విద్యాసంస్థల్లో బుధవారం విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. గాయత్రి నగర్‌లోని నలంద హైస్కూలు అండ్ జూనియర్ కళాశాలల ఆవరణంలో ఈ కార్యక్రమాన్ని కన్నులపండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా నలంద విద్యాసంస్థల చైర్మన్ ఎమ్‌డి.మజహర్, డైరక్టర్ ఎమ్‌డి.ఫహీం మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సహకారంతో ఈ సంబరాలు ఎంతో ఘనంగా చేయగలిగామని, వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమాల్లో నలంద విద్యాసంస్థల ప్రిన్సిపాల్స్ జిలానిబాషా, కె.నాగజ్యోత్స్న, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నేటి నుండి సంక్రాంతి సెలవులు

ప్రజాశక్తి-ఉదయగిరి/ సీతారామపురం : ప్రభుత్వ ఆదేశాల మేరకు సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని 12వ తేదీ నుండి 18వ తేదీ వరకు మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రయివేట్ పాఠశాలలకు సెలవులు ప్రకటించడం జరిగిందని ఎంఇఒ షేక్.మస్తాన్ వలీ బుధవారం తెలిపారు. తిరిగి 19వ తేదీన పాఠశాలను యథావిధిగా ప్రారంభిస్తామన్నారు. సెలవు రోజులలో ఏ పాఠశాలలో కూడా తరగతులు నిర్వహించరాదన్నారు. తరగతులు నిర్వహించిన ఎడల నిబంధనల మేరకు చర్యలు తీసుకోబడతాయన్నారు.

భూసమస్యపై ఇరువురు ఘర్షణ

ప్రజాశక్తి-అనంతసాగరం

మండలంలోని బొమ్మవరం గ్రామంలో అనాదీనం భూములను అర్హులైన పేదలను గుర్తించి పట్టాలు అందించేందుకు బుధవారం తహశీల్దార్ గ్రామసభ నిర్వహించగా నాయకులు ప్రభుత్వ భూమి మీదగ్గర ఉందంటూ ఇరువర్గాల మధ్య తోపులాట జరిగింది. ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమవుతున్న మండలాధికారులు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం అధికారులు గ్రామసభలను తూ.తూ. మంత్రంగా నిర్వహిస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా సమస్యలు గల గ్రామాలను గుర్తించి సమస్యలను పరిష్కరించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

కేన్సర్ నివారణపై అవగాహన

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం కడనూతల గ్రామంలోని ఆర్ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇండియన్ రెడ్‌క్రాస్ నెల్లూరు వారి సౌజన్యంతో ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో కేన్సర్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పివిఎన్ రెడ్డి మాట్లాడుతూ ఇండియన్ రెడ్‌క్రాస్ కేన్సర్ హాస్పిటల్ నెల్లూరు శాఖలో పనిచేస్తున్న డాక్టర్ లక్ష్మీ కౌన్సిలర్ కన్యా కుమారి, పద్మజ పాల్గొని బీటెక్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారన్నారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ కే రాజారెడ్డి, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త కిరణ్‌కుమార్, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ పాల్గొన్నారు.